

# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 08-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 147 రూ॥ 6.00




# కేసీఆర్ నామస్మరణ!

# కాంగ్రెస్ నాయకులకు వేద పారాయణ!!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

- కేసీఆర్ ను తలవకుండా ఉండలేరు!
- కేసీఆర్ ముచ్చట తియ్యకుండా మాట్లాడలేరు!!
- నిత్యం శ్రీరామ జపం చేసినట్లే కేసీఆర్ ను తిడుతూ కొలుస్తున్నారు.
- తెలంగాణ జనం కేసీఆర్ ను మర్చిపోకుండా గుర్తు చేస్తున్నారు.
- ఏం చేశారో చెప్పుకోలేక కేసీఆర్ చేసినవన్నీ గుర్తు చేస్తున్నారు.
- బీఆర్ఎస్ నాయకులకంటే కాంగ్రెస్ నాయకులే కారు పార్టీ గ్రాఫ్ పెంచుతున్నారు.
- మొత్తం మీద తెలంగాణ లో కేసీఆర్ ను మించిన నాయకుడు లేదని నిరూపిస్తున్నారు.
- కాళేశ్వరం పనికి రాదని పదే పదే చెప్పారు.
- ఆఖరుకు కాళేశ్వరం నీళ్ళే దిక్కని నిరూపించారు.
- కేసీఆర్ ను నిత్యం తిట్టి తిట్టి ప్రజల చేత కాంగ్రెస్ నాయకులు తిట్టించుకుంటున్నారు.
- కేసీఆర్ చేసిన పనులన్నీ పరోక్షంగా చెప్పేస్తున్నారు.
- మీరు చేసినవి చెప్పుకోవాల్సింది పోయి కేసీఆర్ చేసిన వాటిని వివరిస్తున్నారు.
- రామ కోటి రాసినట్లు కేసీఆర్ ను కలవరిస్తున్నారు.
- బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ ఆరోపణలే శ్రీరామ రక్ష.
- కాంగ్రెస్ విమర్శలే బీఆర్ఎస్ కు ప్రచారం.
- కేసీఆర్ దేవుడని ప్రజలు మర్చిపోకుండా గుర్తు చేస్తున్నారు.
- కేసీఆర్ ను పదే పదే చావాలని కోరుకుంటూ జనం చేత శాపనార్థాలు పెట్టించుకుంటున్నారు.
- పాలన చేయమని ప్రజలు అవకాశం ఇస్తే కేసీఆర్ జపం చేసుకుంటూ పాలన గాలికి వదిలేస్తున్నారు.
- కేసీఆర్ ను రాజీనామా చేయమని దిక్కుమాలిన డిమాండ్ చేస్తున్నారు.
- పుణ్య కాలం కళ్ళు మూసుకొని కోల్పోతున్నారు.
- అసలు అధికారం లో ఉన్నామనే సోయి లేకుండా రాజకీయాలు సాగిస్తున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

నామం పెట్టుకున్నంత మాత్రాన నారాయణుడి భక్తులైనట్లుకాదు. తీ ర్థ ప్రసాదాలు అందినంత మాత్రాన పుణ్యం దొరికినట్టు కాదు. అలాగే ప్రజలు అదికారం ఇచ్చారు కదా? అది ఏది పడితే అది చేసుకుంటూ పోతే జనం మెచ్చినట్లు కాదు. ప్రజలు గత ఎన్నికల్లో మార్పు కోరుకున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మారో లేక, పథకాలకు ఆకర్షితులయ్యారో గాని బిఆర్ఎస్‌నుఓడించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. పాలించండని ప్రజలు తీర్పిచ్చారు. ప్రజలకు మేలు చేయండి. ఇచ్చిన హామీలు అమలు చేయండి. చెప్పిన మాటలు నెరవేర్చండి. సంక్షేమం మీద దృష్టిపెట్టండి. ఇది తెలంగాణ ప్రజలు కోరుకునేది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది. నిత్యం కేసిఆర్ నామస్మరణ చేస్తోంది. కేసిఆర్ నామాన్ని రామ కోటి రాసినట్లు పారాయణం చేస్తోంది. కేసిఆర్ నామాన్ని వేదపారాయణం చేస్తున్నారు. ఎలాగూ పొగడ్తలతో చేయలేరు. బూతులతో, టిట్ల పురాణం విల్లిసున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఈ వెయ్యిరోజుల్లో మొత్తం వేల సార్లు కేసిఆర్‌ను గుర్తు చేసుకోకుండా ఒక్క ముక్క మాట్లాడడం లేదు. కేసిఆర్ ప్రస్తావన లేకుండా ఏ సభ నిర్వహించడం లేదు. ఒక్కో సభలో పదుల సార్లు కేసిఆర్ నమాన్ని జపిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఓడించిన ప్రజలే మర్చిపోకుండా కాంగ్రెస్ పార్టీ పదే పదే గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల పేర్ల కన్నా కేసిఆర్ పేరును పదే పదే చెప్పి మర్చిపోకుండా చూసుకుంటున్నారు. పదేళ్లలో కేసిఆర్ ఏం చేశాడని అంటున్నారు. ఏం చేయలేదని చెప్పడానికి ఏమీ లేక చెసిన వాటిని మీద విమర్శలు చేస్తున్నారు. అంటే కేసిఆర్ చేసిన ప్రతిపనిని ప్రజలు మళ్లీ మళ్లీ గుర్తు తెచ్చుకునేలా చూసుకుంటున్నారు. ఎక్కడ జనం కేసిఆర్‌ను మర్చిపోతారో అన్నంత ఆతృతగా నిత్యం కేసిఆర్ నామాన్ని కొలుస్తున్నారు. కేసిఆర్ బైటకు రావాలని ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. కొట్లాడితే మొగోడితో, మొండోడితోనే కొట్లాడాలని అనుకుంటారు. అలాగే కేసిఆర్ మీద పై చేయి సాధించాలని కాంగ్రెస్ పెద్దలు అనుకుంటున్నారు. బిఆర్ఎస్‌ను ఓడించామన్న విషయాన్ని మర్చిపోయారు. కేసిఆర్ ఎదుట నిలబడితే మాట్లాడాలనుకుంటున్నారు. కేసిఆర్‌ను ఎదుట నిలబెట్టి తిట్టాలనుకుంటున్నారు. అది సాధ్యం కాకపోవడంతో ప్రస్టేషన్‌కు గురౌతున్నారు. అసలు ప్రజలు అధికారం ఎందుకిచ్చారు? ప్రజలకు ఏం వాగ్ధానాలు చేశారు? అవి నెరవేర్చేందుకు అవసరమైన మార్గాలేమిటి? అనేది ఏనాడో వదిలేశారు. సంపద సృష్టిస్తామన్నారు. అబద్దాలన్నీ ప్రచారం చేశారు. జనాన్ని నమ్మించి ఓట్లేయించుకున్నారు. గెలిచారు. అందులో ఎలాంటి లోపం లేదు. జనాన్ని ఆకర్షించడమే ఎన్నికల ప్రధాన ధ్యేయం. దాన్ని సంపూర్ణంగా వినియోగించుకున్నారు. ఎన్నికల్లో గెలిచారు. అదికారంలోకి వచ్చారు. అదికారంలోకి వచ్చిన మొదటి రోజే మేం చెప్పినవన్నీ అబద్దాలే అని చెప్పకుండా లంకెబిందెలు వున్నాయను కొని వచ్చాం. ఇక్కడ పగిలిపోయిన కుండలు కూడా లేవని ఆనాడే చేతులెత్తేశారు. జనం అడకుండా నోరు మూయించారు. జనం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయదన్న నిర్ణయానికి వచ్చేశారు. అడిగినా రూపాయి రాదన్నది తెలుసుకున్నారు. ఓ వైపు ఎన్నికలముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఓ వైపు అమలు చేసింది లేదు. గ్యారెంటీలు ఇచ్చిన వాటికే దిక్కులేదు. పదేళ్లలో కేసిఆర్ చేసిందేమీటో, రెండున్నరేళ్లలో మేం చేసిందేమిటో అసెంబ్లీలో చెబుతాం. రండి . చర్చిండండి అంటూ సవాలు విసురుతున్నారు. అలా కేసిఆర్‌ను పిలిచి పిలిచి కాంగ్రెస్ నాయకులు అలసిపోయారు. ఇక లాభం లేదని కేసిఆర్ రాజీనామా చేయాలని కొత్త పల్లవి అందుకున్నారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ మాట్లాడని విచిత్రమైన మాటలు మాట్లాడుతున్నారు. అసలు ప్రతిపక్ష హోదా అనేది ప్రభుత్వం ఇచ్చింది కాదు. ప్రభుత్వం పాత్ర అందులో ఏమీ లేదు. అందరు ఎమ్మెల్యేలకు ఇచ్చినట్లే కేసిఆర్‌కు జీతాలు ఇస్తున్నారు. కేసిఆర్ జనంలో లేకపోతే, జనంలోకి రాకపోతే, ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే ఆయన నియోజకవర్గ ప్రజలే నిర్ణయం తీసుకుంటారు. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తారో, ఓడిస్తారో వాళ్లే చూసుకుంటారు. అంతే కాని ప్రభుత్వానికి సంబంధం లేదు. ఓసారి కేసిఆర్‌ను సస్పెండ్ చేస్తామంటారు. కేసిఆర్‌ను ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేశామంటారు. పశుపతిని ఓడించి ఇంట్లో కూర్చోబెట్టామంటారు. మరో వైపు అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తారు. చెప్పినట్లు వినే, రాసే మీడియా చేతిలో వుంది కదా? అని బ్యాటింగ్ బౌలింగ్ మేమే చేస్తామని చెబుతున్నారు. ఎంత కాలం కేసిఆర్ మీద పడి ఏడుస్తారు? కేసిఆర్ చేసిన అప్పులు తీర్చుతున్నామంటారు. కేసిఆర్ తెలంగాణను దివాళా తీశారంటారు. మీ మాటలు నమ్మే జనం ఓట్లేసి గెలిపించారు. రాష్ట్రాని గాడిలో పెడతారని నమ్మారు. మరి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నది ఎవరు? అనే ప్రశ్న కాంగ్రెస్ నాయకుల్లో మననానికి రావడం లేదా? పదేళ్లలో కేసిఆర్ చేయలేని వాటిని తాము చేశామని చెప్పుకున్నప్పుడు ఇక బాధ ఎందుకు? కేసిఆర్ అసెంబ్లీకి రావడమెందుకు? కేసిఆర్ కంటే గొప్పగా పరిపాలన చేస్తే ఇక కేసిఆర్ ను గుర్తు చేసుకోవడమెందుకు? జనం కూడా మర్చిపోయేలా చేయాల్సిందిపోయి, లేపి తన్నించుకోవడం ఎందుకు? కేసిఆర్ బైటకు వస్తే ఎలా వుంటుందో కాంగ్రెస్ ఫార్టీకి తెలియందికాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ స్దితి ఎలా వుందో తెలియందికాదు. ఆరు గ్యారెంటీలలో ఒక్క ఉచిత బస్సు మినహా అమలు చేసిందేమిటి? చెస్తున్నదేమిటి? రైతు భరోసా మూడేళ్లలో ఒక్కసారి ఇచ్చారు. మూడు నాలుగు సార్లు వదిలేశారు. అసలు రైతు బంధు పడుతుందో లేదో నాకు తెలియదు? అని ముఖ్య పాలకుడే చెప్పిన తర్వాత అందుతుందని ఎవరు అనుకుంటారు. వృద్దాప్య పించన్లు పెంచింది లేదు. మహిళలకు రూ.2500 ఇచ్చింది లేదు. విద్యార్ధులకు 5లక్షల కార్డు ఇచ్చింది లేదు. ఏటిఎం కార్డు చూపించి మరీ ఎన్నికల సమయంలో ప్రతి విద్యార్ధికి ఏటిఎం కార్డులాంటిది అందజేస్తాం. ఎప్పుడు ఏం అసవరమనుకున్నా ఆ కార్డు లాప్ టాప్ నుంచి మొదలు, ఫీజులుకూడా విద్యార్ధులే చెల్లించుకోవచ్చని చెప్పారు. ఇచ్చారా? ఇవన్నీ కేసిఆర్ జనంలోకి వచ్చి అడితే కాంగ్రెస్ పరిస్దితి ఏమిటి? కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలకు అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. బంగారం ధర విపరీతంగా పెరిగిందని చేతులెత్తేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలకే దిక్కులేదు. మ్యానిఫెస్టోలో చెప్పిన 420 హామీలకు ఆనవాలేలేదు. ఇవన్నీ అమలు చేయడం కన్నా నిత్యం కేసిఆర్, కేటిఆర్, హారీష్‌రావులను తిడుతూ పోతే చాలు. కాలయాపన చేస్తే చాలు. పుణ్య కాలం పూర్తి చేసుకుంటే చాలు అనుకుంటున్నట్లు పాలిస్తున్నారు? ఈ మూడేళ్లలలో ఫలానా సాగు నీటి పారుదల ప్రాజెక్టు నిర్మాణం చేశాం. కాళేశ్వరం అవసరం లేకుండా సాగు నీరందించామని చెప్పగలిగే పని చేశారా? కాళేశ్వరం కూలిపోయిందనే అనుకుందాం? రైతులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేశారా? బిఆర్ఎస్ హయాంలో 24 గంటల కరంటు అబద్దమన్నారు. ఇప్పుడు 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నారా? కోతలు లేకుండా నిరంతరం ఇస్తున్నారా? లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇచ్చారా? అని జనం అడుగుతుంటే కేసిఆర్ చెసిన అప్పులు అంటారు. కాళేశ్వరం తెరమీదకు తెస్తారు. కమీషన్లతో కాలయాపన చేస్తారు.మేడిగడ్డ పనికి రాదంటారు. తుమ్మిడిహట్టి నిర్మాణం చేస్తామంటారు. మహారాష్ట్ర ప్రభుత్వం అప్పాయింటు మెంటు ఇవ్వడం లేదంటారు. పాలమూరు రంగారెడ్డి ఎందుకు పూర్తి చేయలేదంటారు?

మూడేళ్లుగా ప్రభుత్వం ఎందుకు ముట్టుకోలేదని బిఆర్ఎస్ అడిగే ప్రశ్నకు మాత్రం సమాధానం చెప్పరు. మేం ప్రజలకు జవాబు దారిలమంటారు. ఉద్యోగుల కోరికలు కొండెక్కి స్తారు? రిటైర్ అయిన ఉద్యోగుల బెన్ఫిట్స్ వాయిదాలు వేస్తారు. విద్యార్ధుల పీజు రీఎంబర్స్ మెంట్ పాపం మాది కాదంటారు? బిఆర్ఎస్ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూములు కేసిఆర్ఇంట్లో నుంచి ఇచ్చారా? అంటారు.ఆ ఇండ్లనే పంచి గొప్పలు చెప్పుకుంటారు. ఎలా పడితే అలా మాటలు చెప్పి 1000 రోజులు పూర్తి చేసుకున్నారు. పుణ్యంకోసం కేసిఆర్ జపం చేస్తున్నారు?





# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

మంగళవారం 08-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 147 రూ॥ 6.00





- ఒకప్పుడు భక్తి, ఆనందాలకు గుర్తు
- నేడు ఆర్థిక భారంతో సామాన్యుల నడ్డి విరుస్తున్న వైనం
- పండుగల వేళ సొంతూళ్లకు వెళ్లాలంటే చార్జీల భయం
- రాష్ట్రంలో బోనాలు, వినాయకచవితి, బతుకమ్మ, దీపావళి పండుగలు కీలకం
- ఈ పండుగలకు అవసరమైన వస్తువుల ధరలకు రెక్కలు
- షాకిస్తున్న పూల ధరలు
- బెంబేలెత్తుతున్న సామాన్యులు
- ధైర్యంగా పండుగలకు ఖర్చు చేసేది పేదలే!
- ఖర్చుల దెబ్బకు వీరు అప్పుల పాలు
- రైతు, వినియోగ దారుల దోపిడీ


# భారంగా మారుతున్న పండుగలు

## • దళారీలకు అపరిమిత లాభాలు • మార్కెట్ పై ప్రభుత్వ పర్యవేక్షణ అవసరం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్, నేటిధాత్రి:**
పండుగల సీజన్ రాకతో, ఆకాశాన్నంటిన నిత్యావసరాలు, పూజాసామగ్రి ధరలు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల బడ్జెట్ తల్లక్రిందులవుతోంది. రాష్ట్రంలో ద్రవ్యోల్బణ ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల వినాయక చవితి, బతుకమ్మ, దసరా, దీపావళి, సంక్రాంతి వంటి ప్రధాన పండుగలను జరుపుకోవడం సామాన్యుడికి భారంగా మారుతోంది. ఇటీవలి నివేదికల ప్రకారం,దేశంలోనే తెలంగాణ అత్యధిక ద్రవ్యోల్బణ రేట్లను నమోదు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ద్ర వ్యోల్బణం 6.86 శాతం, పట్టణ ప్రాంతాల్లో 5.92 శాతంగా ఉంది. పండుగల సమయంలో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని వ్యాపారులు ధరలను భారీగా పెంచేస్తున్నారు. వినాయక చవితి, దీపావళి పండుగల్లో విపరీతంగా వాడే మిఠాయిల తయారీలో ఉపయోగించే చక్కెర, డ్రై ఫ్రూట్స్ ధరలు పెరగడం వల్ల స్వీట్ల ధరలు భారీగా పెరిగాయి. పూజకు వాడే పూల ధరలు రెట్టింపు అయ్యాయి. తెలంగాణ సాంస్కృతిక పండుగ అయిన బతుకమ్మకు వాడే తంగేడు, గునుగు, బంతి పూల ధరలు కాలానుగుణంగా విపరీతంగా పెరుగుతాయి. దసరాకు సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల పేరిట 50% నుండి 100% వరకు అదనపు ఛార్జీలు వసూలు చేయడం అదనపు భారం. కాకపోతే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం వుండటం అనుకూలమే అయినా, పురుషులు, పిల్లల టిక్కెట్ ధరలు జేబులకు చిల్లులు పెడుతు న్నాయి. మహిళలకు సానుకూలమని ప్రకటించుకున్న ప్రభుత్వం, మిగిలిన కుటుంబ సభ్యులనుంచి రెట్టింపు ముక్కుపిండి వసూలు చేస్తుండటంతో మొత్తం సగటు కుటుంబంపై విపరీతమైన చార్జీల భారం పడుతోంది. ఇక సంక్రాంతి పడగకు పిండి వంటల కోసం వాడే నూనెలు, నెయ్యి, పప్పు దినుసుల ధరలు ప్రతి ఏటా పండుగ సమయానికి కొండెక్కుతున్నాయి.



### అప్పులపాలవుతున్న పేదలు

ఆర్థిక పరిశోధనల ప్రకారం, కుటుంబ ఆదాయం తగ్గే కొద్దీ పండుగల కోసం కేటాయించే బడ్జె ట్ శాతం పెరుగుతోంది. ఇది దిగువ వర్గాల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తోంది. ఎగువ మధ్యతరగతి ప్రజలు తమ మొత్తం వార్షిక వ్యయంలో సగటున 21.87 శాతం పండుగల కోసం ఖర్చు చేస్తుండగా, మధ్యతరగతి కుటుంబాలు పండుగల సీజన్‌లో సగటున 22.78 శాతం బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు. ఇక దిగువ మధ్యతరగతి వారు తమ పరిమిత ఆదాయంలో ఏకంగా 25.83 శాతం పండుగ అవసరాల కోసమే ఖర్చు చేయాల్సి వస్తున్నట్టు, పేదవర్గాలు తమ ఆదాయంలో అత్యధికంగా అంటే 28.38 శాతం వ్యయాన్ని పండుగలకు కేటాయించడం వల్ల అప్పుల బారిన పడుతున్నట్టు ఆర్థిక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈవిధంగా నిత్యావసర ధరల మంట, పెరిగిన బస్సు ప్రయాణ చార్జీలు, రాష్ట్ర ప్రజలు పండుగలను ఉత్సాహంగా జరుపుకోలేకపోతు న్నారు.

### పండుగలకు విశిష్ట స్థానం

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో బోనాలు, వినాయకచవితి, బతుకమ్మ, దీపావళి పండుగలకు విశిష్ట స్థానం వుంది. ప్రస్తుత మార్కెట్? ధరలు, ద్రవ్యోల్బణం కారణంగా సామాన్యుల్లో ఈ పండుగలు ఉత్సాహాన్ని నింపలేకపోతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఖర్చుకు తమకు వచ్చే ఆదాయానికి పొంతన లేకపోవడంతో, తమకు అత్యంత ముఖ్యమైన ఈ పండుగలు సామాన్యుల్లో ఆనందాన్ని నింపడంలేదు.

### ఆషాఢ బోనాలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. కొత్త కుండ, పట్టు వస్త్రాలు, అమ్మవారికి సమర్పించే చీరె-సారె, పూజా సామగ్రి ధరలు గత రెండేళ్లలో 30%-40% పెరిగాయి. అలాగే బోనాలలో ముఖ్యమైన మేకపోతు/కోడి మాంసం ధరలు పండుగ ఆదివారాల్లో కిలో రూ. 800 నుండి రూ. 1,000 దాటుతుండటంతో సామాన్యుడి బడ్జెట్ తలకిందులవుతోంది.ప్రభుత్వం ఈ పండుగ ఏర్పాట్ల కోసం కేవలం దేవాలయాలకే దాదాపు రూ. 15 కోట్ల నుండి రూ. 20 కోట్ల బడ్జెట్ కేటాయిస్తోంది. సాధారణంగా ఒక మధ్యతరగతి కుటుంబం బోనం సమర్పించడానికి, బంధువులకు విందు ఇవ్వడానికి కనీసం రూ. 5,000 నుండి రూ. 10,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

### వినాయకచవితి

భాద్రపద మాసంలో వచ్చే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వీధివీధినా ఎంతో కోలాహలంగా జరుగుతాయి. మట్టి మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రంగుల ధరలు పెరగడం వల్ల వినాయక విగ్రహాల ధరలు భారీగా పెరిగాయి. గతంలో రూ. 85,000 పలికిన 20 అడుగుల విగ్రహం ఇప్పుడు రూ. 1,00,000 పైనే పలుకుతోంది. తెలంగాణలో (ప్రధానంగా హైదరాబాద్‌లో) వినాయక నవరాత్రుల వల్ల దాదాపు రూ. 5,000 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగుతా యి. వీధుల్లో పెట్టే చందాలు , నైవేద్యాలు (లడ్డూలు, మోదకాలు), మరియు పూజా పత్రి ధరలు పెరగడం వల్ల సాధారణ నివాసితులపై పరోక్ష భారం పడుతోంది.

### దసరా (బతుకమ్మ)

తెలంగాణలో దసరా అత్యంత పెద్ద పండుగ. దీనికి ముందు తొమ్మిది రోజుల పాటు మహిళలు ప్రకృతిని ఆరాధిస్తూ 'బతుకమ్మ' పండుగను జరుపుకుంటారు. బతుకమ్మను పేర్చడానికి వాడే తంగేడు, గునుగు, చామంతి, బంతి పూల ధరలు పండుగ రోజుల్లో ఆకాశాన్ని తాకుతాయి. దసరాకు కొత్త బట్టలు , పిండి వంటల ఖర్చులు మధ్యతరగతి జీతాన్ని హరిస్తాయి. వీటికి తోడు సొంత ఊర్లకు వెళ్లేందుకు ప్రయాణ ఛార్జీలు (ఆర్టీసీ/ప్రైవేట్ వాహనాలు) అదనపు భారం. దస రా సమయంలో కేవలం తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సుల ద్వారానే సుమారు రూ. 195 కోట్ల ఆదాయం సమకూరుతుందంటే, సామాన్యులు ప్రయాణాల కోసం ఎంత ఖర్చు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఒక సగటు కుటుంబానికి దసరా షాపింగ్ మరియు ప్రయాణాల ఖర్చు రూ. 15,000 నుండి రూ. 25,000 వరకు దాటుతోంది.

### దీపావళి

చీకట్లను పారద్రోలుతూ వెలుగులు నింపే దీపావళి పండుగను లక్ష్మీపూజ, పిండివంటలు మరి యు బాణాసంచాతో జరుపుకుంటారు. దీపావళి అంటేనే క్రాకర్స్ (బాణాసంచా). సుప్రీంకోర్టు నిబంధనలు, గ్రీన్ క్రాకర్స్ తయారీ ఖర్చులు మరియు రవాణా ఛార్జీల వల్ల బాణాసంచా ధరలు 40% నుండి 50% వరకు పెరిగాయి. పూజకు వాడే ప్రమిదలు, నూనె, పువ్వుల ధరలు కూడా సాధారణ రోజుల కంటే రెట్టింపు అవుతాయి. ఒక సామాన్య కుటుంబంలో పిల్లల కోసం కొన్ని క్రాకర్స్ కొనాలన్నా కనీసం రూ. 2,000 నుండి రూ. 5,000 ఖర్చు అవుతోంది. స్వీట్లు, బహుమతులు , మరియు ఇంటి అలంకరణల తో కలిపి దీపావళి బడ్జెట్ రూ. 10,000 మార్కును సులువుగా దాటేస్తోంది.

### రిటైల్‌లో రెట్టింపు ధరలు

ఈ విధంగా, ఒకప్పుడు కేవలం సంతోషాన్ని పంచిన పండుగలు, నేడు అప్పులు చేస్తేనే గాని జరుపుకోలేని పరిస్థితికి మధ్య, దిగువ మధ్యతరగతి వర్గాలను నెట్టేస్తున్నాయి. ఒకప్పుడు కేవలం భక్తి, ఆనందాలకు ప్రతీకగా నిలిచిన ఈ పండుగలు నేడు సామాన్యుడి బడ్జెట్?ను తల్లక్రిందులు చేస్తున్నాయి. మార్కెట్ నిపుణుల విశ్లేషణల ప్రకారం, పెట్రోల్, డీజిల్ ధరలలో వచ్చే హెచ్చుతగ్గు లు రవాణా, లాజిస్టిక్స్ మరియు తయారీ ఖర్చులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తెలంగాణకు అవసరమైన పప్పుధాన్యాలు, ఉల్లిపాయలు, కూరగాయలు మరియు పువ్వులు చాలావరకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతాయి. రవాణా ఖ ర్చులు పెరగడం వల్ల మార్కెట్‌కు వచ్చేసరికి వీటి రిటైల్ ధరలు రెట్టింపు అవుతున్నాయి. మార్కెట్ నిపుణుల విశ్లేషణల ప్రకారం, పెట్రోల్, డీజిల్ ధరలలో వచ్చే హెచ్చుతగ్గులు రవాణా, లాజిస్టిక్స్ మరియు తయారీ ఖర్చులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తెలంగాణకు అవసరమైన ప ప్పుధాన్యాలు, ఉల్లిపాయలు, కూరగాయలు మరియు పువ్వులు చాలావరకు మహారాష్ట్ర, కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతాయి. రవాణా ఖర్చులు పెరగడం వల్ల మార్కెట్‌కు వచ్చేసరికి వీటి రిటైల్ ధరలు రెట్టింపు అవుతున్నాయి వివిధ వస్తువులపై ఉన్న వస్తు సేవల పన్ను మరియు ప్యాకేజింగ్ మెటీరియల్స్ ఖర్చులు పెరగడం పండుగ స్వీట్లు, దుస్తు లు, బాణాసంచా ధరల పెంపునకు కారణమవుతోంది. పండుగ సీజన్‌లో మిఠాయిల తయారీకి వాడే చక్కెర ధరలు పెరగడం వల్ల బ్రాండెడ్ స్వీట్ కంపెనీలు తమ ధరలను 2% నుండి 5% వరకు పెంచుతున్నాయి. అయితే, కొన్ని కేటగిరీలపై ప్రభుత్వం జిఎస్‌టి సవరణలు చేపడుతున్నప్పటికీ, ముడిసరుకుల ధరల భారం రిటైల్ మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. పండుగల సమయంలో ఒకేసారి అందరూ మార్కెట్లోకి రావడం వల్ల డిమాండ్ విపరీతంగా పెరుగుతుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ లాభాలకు విక్రయిస్తుంటారు. ఉదాహరణకు, పండుగ వేళ చక్కెరకు తగినంత నిల్వలు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో కృత్రిమ కొరత కారణంగా ధరలు పెరిగాయని ప్రభుత్వ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పండుగలకు హైదరాబాద్ వంటి నగరాల నుండి సొంత ఊర్లకు వెళ్లే వారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. ఈ రద్దీని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు టికెట్ ధరలను భారీగా పెంచేస్తారు. తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ పండుగ ప్రత్యేక బస్సులను నడుపుతున్నప్పటికీ, తిరుగు ప్రయాణంలో బస్సులు ఖాళీగా రావడం వల్ల అయ్యే అదనపు ఖర్చుల సర్దుబాటు కోసం ప్రత్యేక బస్సులకు అదనపు ఛార్జీలు వర్తింపజేయడం సామాన్యులపై మరింత భారాన్ని మో పుతోంది.ధరల మంట కారణంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోంది. పండుగ సంతోషాల కోసం చాలా మంది అప్పులు చేయాల్సిన లేదా పొదుపు మొత్తాలను కరిగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల నుండి సామాన్యుడిని రక్షించడానికి ప్రభుత్వం పండుగ సీజన్లలో టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా మార్కెట్ ధరలను పర్యవేక్షించడం, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడం మరియు పండుగ కానుకల ద్వారా నిత్యావసరాలను రాయితీపై అందించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పువ్వుల ధరలకు రెక్కలు

తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో అకాల వర్షాలు, వరదల వల్ల పూల తోటలు దెబ్బతిని దిగుబడి బాగా తగ్గిపోయింది. మార్కెట్‌కు వచ్చే సప్లై సగానికి పైగా పడిపోవడం ధరల పెరుగుదలకు ముఖ్య కారణం. రైతుల దగ్గర తక్కువ ధరకే కొనుగోలు చేసే మధ్యవర్తులుపండుగ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో రేట్లను ఇ ష్టారాజ్యంగా పెంచేస్తున్నారు. పూలు త్వరగా పాడైపోయే వస్తువు కావడం, మార్కెట్లలో సరైన నిల్వ సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారులు తక్కువ నిల్వలను తెచ్చి, డిమాండ్ ఉన్నప్పుడు ఎక్కువధరలకు అమ్ముతున్నారు. ధరల తాకిడి తట్టుకోలేక చాలా మంది మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు పూజల కోసం ఎక్కువ రోజులు మన్నే కృత్రిమ పూల తోరణాలు లేదా ప్లాస్టిక్ అలంకరణల వై పు మొగ్గు చూపుతున్నారు.



మరికొందరు తమ ఇళ్లలోనే చిన్న కుండీలలో దేవుడి పూజకు సరిపడా పూల మొక్కలను పెంచుకుంటున్నారు. అయినప్పటికీ సాంప్రదాయబద్ధంగా పచ్చి పూలతో బతుకమ్మను పేర్చాలన్నా, వినాయకుడికి పత్రి సమర్పించాలన్నా సామాన్యుడి జేబుకు చిల్లు పడక తప్పడం లేదు.

"సాధారణ రోజుల్లో పది-ఇరవై రూపాయలు ఉండే బంతి పూలు, చామంతి కిలో పండుగ వచ్చేసరికి వందల రూపాయలకు ఎగిరిపోతే మేం దేవుడికి పూజ ఎలా చేసుకోవాలి?" అంటూ గృహిణులు వాపోతున్నారు. పండుగ సంతోషం కంటే పూల కొనుగోలుకే సగం బడ్జెట్ ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రకరకాల పూలతో అలంకరించాల్సిన మహిళలు, ధరల మోత కారణంగా తక్కువ రకాల పూలతో లేదా కేవలం బంతి పూలతోనే సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. సంప్రదాయాన్ని ఆచరించాలన్నా ద్రవ్యోల్బణం అడ్డు తగులుతోందని మథనపడుతున్నారు.మార్కెట్లలో కొనుగోలుదారులు, చిల్లర వ్యాపారుల మధ్య ధరల విషయమై తీవ్ర వాగ్వాదాలు, బేరసారాలు నిత్యకృత్యమయ్యాయి. "ఎంత ధర ఉన్నా పూజకు పూలు తప్పనిసరి కాబట్టి కొనక తప్పడం లేదు" కానీ ఇలా ప్రతి పండుగకు ధరలు పెరిగితే ఎలా బతకాలని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.పచ్చి పూల స్థానంలో ప్లాస్టిక్, కృత్రిమ పూలు లేదా కాగితంతో చేసిన అలంకరణలను కొనుగోలు చేయాల్సి వస్తోందని, దేవుడికి నైవే ద్యం ఎంత శ్రద్ధగా పెంచుతామో, పూల ఖర్చు కూడా అంత భారంగా మారిందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు.

### ప్రభుత్వం మార్కెట్ ధరలను పర్యవేక్షించాలి

పండుగ సంతోషాల కోసం చాలా మంది అప్పులు చేయాల్సిన లేదా పొదుపు మొత్తాలను కరిగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల నుండి సామాన్యుడిని రక్షించడానికి ప్రభుత్వం పండుగ సీజన్లలో టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా మార్కెట్ ధరలను పర్యవేక్షించడం, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడం మరియు పండుగ కానుకల ద్వారా నిత్యావసరాలను రాయితీపై అందించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక




మంగళవారం 08-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 147 రూ॥ 6.00





- Festivals were once symbols of devotion and joy.
- Today, the financial burden is breaking the backs of the common people.
- The fear of high travel costs looms over those wishing to visit their hometowns for festivals.
- Key festivals in the state include Bonalu, Vinayaka Chavithi, Bathukamma, and Diwali.
- Prices of essential items for these festivals have skyrocketed.
- Flower prices are shocking.
- Common people are in a state of panic.
- It is the poor who boldly spend on festivals!
- They often fall into debt due to these expenses.
- Farmers and consumers are being exploited.

# Festivals Becoming a Financial Burden




- **Middlemen reap unlimited profits.**
- **Government oversight of the market is essential.**

**Hyderabad, NetiDhathri :** With the arrival of the festive season, the skyrocketing prices of essentials and puja materials are throwing the budgets of middle-class and lower-middle-class families into disarray. High inflation in the state is making it a burden for the common man to celebrate major festivals like Vinayaka Chavithi, Bathukamma, Dussehra, Diwali, and Sankranti. Recent reports indicate that Telangana is recording the highest inflation rates in the country, standing at 6.86% in rural areas and 5.92% in urban areas. Traders are taking advantage of the surge in demand during the festive season to drastically hike prices. The prices of sweets have skyrocketed due to the rising costs of sugar and dry fruits—key ingredients used in the massive quantities of sweets prepared for festivals like Vinayaka Chavithi and Diwali. Flower prices for rituals have doubled. Similarly, the prices of Tangedu, Gunugu, and marigold flowers—essential for the Telangana cultural festival of Bathukamma—surge significantly during the season. Travellers heading to their hometowns for Dasara face an additional financial burden as the RTC levy surcharges ranging from 50% to 100% on "special buses." While free bus travel for women offers some relief, the ticket costs for men and children are taking a heavy toll on household budgets. Although the government promotes the free travel scheme as a benefit for women, the steep fares charged to other family members result in an immense overall financial burden on the average family. Furthermore, the prices of cooking oils, ghee, and lentils—staples for preparing traditional snacks during Sankranti—consistently shoot up during the festival season each year.

### The Poor Falling into Debt

Economic studies indicate that as family income decreases, the proportion of the budget allocated to festivals increases. This trend undermines the financial security of lower-income groups. While upper-middle-class households spend an average of 21.87 percent of their total annual expenditure on festivals, middle-class families allocate an average of 22.78 percent of their budget to the festive season. Financial studies reveal that the lower-middle class is compelled to spend as much as 25.83 percent of their limited income on festival-related needs, while the poor often fall into debt by allocating the highest share—28.38 percent—of their income to these celebrations. Consequently, due to soaring prices of essential commodities and increased bus fares, the people of the state are unable to celebrate festivals with enthusiasm.

### A Special Place for Festivals

Festivals such as Bonalu, Vinayaka Chavithi, Bathukamma, and Diwali hold a special place in the culture and traditions of Telangana. However, due to current market prices and inflation, these festivals are failing to generate enthusiasm among the common people. In particular, the mismatch between rising expenses and income means that these festivals—which are deeply significant to them—are not bringing the expected joy.

### Ashada Bonalu

The Ashada Masam Bonalu festival, a symbol of Telangana's culture, is celebrated with great devotion and fervor across the state, including the twin cities of Hyderabad and Secunderabad. Over the past two years, the prices of essential items—such as new earthen pots, silk garments, the saree and sare (ritual offerings) for the Goddess, and puja materials—have risen by 30% to 40%. Furthermore, the prices of goat and chicken meat—key components of the Bonalu feast—soar to between ¹ 800 and over ¹ 1,000 per kilogram on festival Sundays, throwing the common man's budget into disarray. The government allocates a budget of approximately ¹ 15 crore to ¹ 20 crore specifically for temple arrangements during this festival. Typically, a middle-class family has to spend anywhere from ¹ 5,000 to ¹ 10,000 to offer the Bonam and host a feast for relatives.

### Vinayaka Chavithi

The Vinayaka Chavithi Navaratri celebrations, which take place during the month of Bhadrapada, are observed with great fanfare and bustle in every street. The prices of Vinayaka idols have risen sharply due to the increased costs of clay, Plaster of Paris (PoP), and paints. A 20-foot idol that previously cost ¹ 85,000 now commands a price of over ¹ 1,00,000. The Vinayaka Navaratri celebrations in Telangana (particularly in Hyderabad) generate economic transactions worth approximately ¹ 5,000 crore. Ordinary residents face an indirect financial burden due to rising costs associated with street-level donations, naivedyam offerings (such as laddus and modaks), and the flowers and leaves (patri) used for worship.

### Dasara (Bathukamma)

Dasara is the biggest festival in Telangana. Preceding it, women celebrate the 'Bathukamma' festival for nine days, worshipping nature. During the festival, the prices of flowers used to arrange the Bathukamma—such as Tangedu, Gunugu, Chamanti (chrysanthemum) and Banti (marigold)—skyrocket. Expenses for new clothes and traditional snacks during Dasara take a significant toll on middle-class salaries. Added to this is the extra financial burden of travel fares (RTC or private vehicles) for those visiting their home towns. The fact that the Telangana RTC alone generates revenue of approximately ¹ 195 crore through special buses during Dasara illustrates the substantial amount common people spend on travel. For an average family, the total expenditure on Dasara shopping and travel often exceeds the range of ¹ 15,000 to ¹ 25,000.

### Diwali

Diwali, the festival that dispels darkness and brings light, is celebrated with Lakshmi Puja, traditional delicacies, and fireworks. Diwali is synonymous with firecrackers. Due to Supreme Court regulations, the manufacturing costs of "green crackers," and transportation charges, firecracker prices have risen by 40% to 50%. The prices of items used for the puja—such as earthen lamps, oil, and flowers—also double compared to normal days. For an average family, buying even a modest amount of fire crackers for the children costs between ¹ 2,000 and ¹ 5,000. When sweets, gifts, and home decorations are included, the total Diwali budget easily crosses the ¹ 10,000 mark.

### Doubled Retail Prices

Consequently, festivals that once brought pure joy are now pushing lower-middle-class families into a situation where they must incur debt to celebrate them. These festivals, which once symbolized devotion and happiness, are now wreaking havoc on the common man's budget. According to market analysts, fluctuations in petrol and diesel prices are significantly impacting transportation, logistics, and manufacturing costs. A large portion of the pulses, onions, vegetables, and flowers required by Telangana is imported from other states such as Maharashtra, Karnataka, and Andhra Pradesh. Rising transportation costs are causing retail prices to double by the time these goods reach the market. According to market analysts, fluctuations in petrol and diesel prices are significantly impacting transportation, logistics, and manufacturing costs. A large portion of the pulses, onions, vegetables, and flowers required by Telangana is imported from states like Maharashtra, Karnataka, and Andhra Pradesh. Additionally, the Goods and Services Tax (GST) on various commodities and rising packaging material costs are driving up the prices of festive sweets, clothing, and firecrackers. Branded sweet manufacturers are raising their prices by 2% to 5% due to the increased cost of sugar, a key ingredient for sweets during the festive season. Although the government is revising GST rates for certain categories, the burden of raw material costs remains clearly visible in the retail market. Demand surges dramatically during festivals as consumers flock to the market simultaneously; capitalizing on this, some traders create artificial shortages to sell goods at higher profit margins. For instance, government reports indicate that sugar prices rose in certain areas due to artificial shortages, despite adequate stock levels during the festive period. Every festival season, hundreds of thousands of people travel from cities like Hyderabad to their hometowns. Private travel operators exploit this rush to drastically hike ticket prices. Although the Telangana State Road Transport Corporation operates special festival buses, the imposition of additional charges—intended to offset the costs of return trips made with empty buses—places a further financial burden on the common man. Skyrocketing prices are significantly eroding the purchasing power of middle-class and lower-middle-class families, often forcing them to incur debt or deplete their savings to celebrate the festival. To protect the common person from these circumstances, it is imperative for the government to take measures such as monitoring market prices via task force teams during the festive season, curbing black-market activities, and providing essential commodities at subsidized rates through festival gift schemes.

### Skyrocketing Flower Prices

Unseasonal rains and floods in Telangana and neighbouring states like Karnataka and Andhra Pradesh have damaged flower crops, leading to a significant drop in yield. The primary reason for the price hike is that market supply has fallen by more than half. Middlemen, who purchase flowers from farmers at low rates, are exploiting the festive demand to arbitrarily inflate prices in wholesale and retail markets. Since flowers are perishable and markets lack adequate storage facilities, traders stock smaller quantities and sell them at high prices when demand peaks. Unable to bear the brunt of these high prices, many middle-class families are now opting for artificial flower garlands or plastic decorations that last longer for rituals. Others are cultivating enough flowering plants in small pots at home to meet their worship needs. Nevertheless, for those wishing to traditionally arrange the Bathukamma with fresh flowers or offer Patri (sacred leaves) to Lord Vinayaka, the cost inevitably burns a hole in the common man's pocket.

"How are we supposed to perform rituals when the price of marigolds and chrysanthemums—usually ten or twenty rupees—skyrockets to hundreds of rupees during the festival?" lament housewives. They express frustration that half their budget is being spent on buying flowers rather than on the festivities themselves. Women preparing to decorate for the Bathukamma festival are lamenting their inability to use a wide variety of flowers due to skyrocketing prices; instead, they are forced to settle for fewer varieties or rely solely on marigolds. They are distressed that inflation is hindering their ability to observe traditions. Heated arguments and intense bargaining over prices between buyers and retailers have become a daily occurrence in the markets. While people acknowledge that flowers are essential for worship—making purchase unavoidable—the common man questions how they can manage if prices continue to rise with every festival. There is deep dissatisfaction as people are forced to opt for plastic, artificial, or paper decorations instead of fresh flowers; the cost of flowers has become as burdensome as the devotion with which they offer naivedyam (ritual food offerings) to the deity.

### Government Must Monitor Market Prices


Many are finding themselves in a situation where they must incur debt or deplete their savings to celebrate the festival. To protect the common person from these circumstances, it is imperative for the government to take measures such as monitoring market prices via task force teams during the festive season, curbing black market activities, and providing essential commodities at subsidized rates through festival gift schemes.



22nd ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 08-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 147 రూ॥ 6.00




## కోటి ఓట్ల తొలగింపునకు
# కుట్ర

- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు గల్లంతు
- పెదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర
- దీనిపై లౌకిక శక్తులు ఏకం కావాలి
- ఎస్ఐఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక

05 లో

## తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు
# మరోసారి పొడిగింపు

- అక్టోబర్ 7 వరకు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది.
ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.
కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

## 22ఏ పేరుతో సాగుతున్న
# భూదందా




- వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటి
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- గన్‌పార్క్ వద్ద బీజేపీ తీవ్ర నిరసన




హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేపీఎల్పీ నేత ఏలేటి

05 లో









# ఇది శాసనసభ..కౌరవ సభా?

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యం.. మహిళ సభ్యుల పట్ల అమానుష వైఖరి

- నల్ల టీషర్టులు, ప్లకార్డులతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అడ్డంకులు
- గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ గేటు వరకు ఉద్రిక్తత.. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు అరెస్ట్
- మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగారు.. గొంతు నొక్కారు: హరీశ్‌రావు, కేటీఆర్
- 22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరు గ్యారెంటీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న బీఆర్ఎస్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించేందుకు గన్‌పార్క్ నుంచి నల్ల టీషర్టులు, ప్లకార్డులతో బయలుదేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నల్ల టీషర్టులతో సభలోకి అనుమతించబోమంటూ పోలీసులు నిలువరించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను పోలీసులు అరెస్ట్ చేసి వాహనాల్లో తరలించారు.
ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పలువురు బీఆర్ఎస్ నేతలకు గాయాలయ్యాయని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. కేటీఆర్ చేతికి, నుదిటికి గాయాలయ్యాయని, జగదీశ్‌రెడ్డి కిందపడటంతో కాలికి గాయమైందని, మరికొందరు ఎమ్మెల్యేలకు కూడా గాయాలయ్యాయని తెలిపారు. హరీశ్‌రావును పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించి తరలించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

### మహిళా సభ్యుల పట్ల దురుసు ప్రవర్తన

మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణంగా ఉందని బీఆర్ఎస్ తీవ్రంగా మండిపడింది. మహిళా ప్రజాప్రతినిధుల చీరలు లాగడం, గొంతు నొక్కే ప్రయత్నం చేయడం జరిగిందని ఆరోపించింది. సీనియర్ మహిళా నాయకురాళ్ల పట్ల ఇలాంటి వైఖరి ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.


### "ఇది శాసనసభ.. కౌరవ సభా?"

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "ఇది శాసనసభా.. లేక కౌరవ సభా? మహిళా శాసనసభ్యుల చీరలు లాగుతారా? ఎమ్మెల్యేలను మెడ పట్టుకుని గెంటేస్తారా? ప్రజాప్రతినిధులపై పోలీసులను ప్రయోగిస్తారా?" అంటూ ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఈరోజు బ్లాక్‌డేగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు.
మహిళా సభ్యుల పట్ల దురుసుగా వ్యవహరించిన పోలీసులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రభుత్వం చర్చ నుంచి ఎందుకు పారిపోతోందని ప్రశ్నించారు. తమను సభలో మాట్లాడకుండా అడ్డుకోవడం ద్వారా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

### "వెయ్యి రోజుల వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే"

ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీలు, పింఛన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రయత్నించామని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నిస్తే తమను అడ్డుకున్నారని ఆరోపించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వ వైఫల్యాలు బట్టబయలు అవుతాయనే భయంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సభలోకి రానివ్వకుండా కుట్ర చేశారని విమర్శించారు.



### "అభయహస్తం కాదు.. భస్మాసుర హస్తం"

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు గడిచినా హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు అభయహస్తంగా కనిపించిన కాంగ్రెస్..
అధికారంలోకి వచ్చిన తర్వాత భస్మాసుర హస్తంగా మారిందని వ్యాఖ్యానించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధించిన జీవో 97, రూ.18 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, రైతులు, సింగరేణి కార్మికులు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, సర్వేయర్ల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

### 22ఏపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కేటీఆర్ తెలిపారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టిన ప్రభుత్వాన్ని ప్రజలే నిషేధిస్తారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలను నెల రోజులపాటు నిర్వహించి అన్ని వర్గాల సమస్యలపై సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు.

### "ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చ ఎలా?"

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి, ప్రతిపక్షం లేకుండా చర్చలు నిర్వహించడంపై ఆ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ జరిగిందని కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపించారు. 22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక అంశాలపై ప్రధాన ప్రతిపక్షం లేకుండా నామమాత్రపు చర్చ జరిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు తమకు ఉందని, ప్రశ్నించే గొంతులను ఎన్ని విధాలుగా అణచివేసినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. "ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని హెచ్చరించారు.

# అసెంబ్లీ గేటు వద్ద రణరంగం!

- నల్లచొక్కాలతో వచ్చిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు అడ్డుకట్ట.. పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం
- మహిళా ఎమ్మెల్యేలను జుట్టు పట్టుకుని ఈడ్చారంటూ సబిత ఆరోపణ.. తాతా మధు వివరణతో కొత్త వివాదం
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ, కాంగ్రెస్ మండిపాటు.. క్షమాపణ చెప్పాలని కేసీఆర్‌కు డిమాండ్
- మరోవైపు ఉద్యోగాల కోసం నిరుద్యోగుల అసెంబ్లీ ముట్టడి.. అరెస్టులతో ఉద్రిక్తత

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో వివాదం ముదిరింది. ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించగా.. మరోవైపు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

### మహిళా ఎమ్మెల్యేలపై దారుణంగా వ్యవహరించారంటూ సబిత ఆగ్రహం

అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు వ్యవహరించిన తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చారని, చీరలు లాగుతూ విచక్షణారహితంగా వ్యవహరించారని ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగుతున్న సమయంలో కేటీఆర్ అక్కడికి వచ్చి అడ్డుకోకపోయి ఉంటే పరిస్థితి మరింత దారుణంగా మారేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా ప్రభుత్వం అణచివేస్తోందని విమర్శించారు.

### తన వ్యాఖ్యలు స్పీకర్‌ను ఉద్దేశించి కావు: తాతా మధు

అసెంబ్లీ ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వివరణ ఇచ్చారు. అసెంబ్లీలోకి వెళ్తున్న సమయంలో తోపులాట జరిగిందని, తన షర్టు, ఫ్యాంటు లాగేందుకు, గొంతు నొక్కేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఈ క్రమంలో ఆవేదనతో తాను కొన్ని ప్రశ్నలు సంధించానని, వాటిని స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలుగా భావించడం సరికాదన్నారు. స్పీకర్ వ్యవస్థ పట్ల, వ్యక్తిగతంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేశారు. తన వ్యాఖ్యల్లో ఏదైనా స్పీకర్‌ను ఉద్దేశించినట్లు భావిస్తే ఆ మాటలను ఉపసంహరించుకుంటున్నానని, విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు.

### తాతా మధును బర్తరఫ్ చేయాలి: ఏలేటి

తాతా మధు వ్యాఖ్యలపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత భాషను ఉపయోగించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. తాతా మధును తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు క్షమాపణ చెప్పాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి సీతక్క భావోద్వేగానికి గురైన అంశాన్ని ప్రస్తావిస్తూ సభలో జరిగిన పరిణామాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి.

### పోలీసుల చర్యలపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

అసెంబ్లీ గేటు వద్ద తమ ప్రజాప్రతినిధులపై పోలీసులు దాడి చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆరోపించారు. చీఫ్ మార్షల్ వచ్చి పరిస్థితిపై వివరణ ఇవ్వాలని, స్పీకర్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉన్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ చరిత్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని అన్నారు. మన్నె క్రిశాంక్ కూడా పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తూ.. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారం రాష్ట్రంలోని మహిళలందరినీ అవమానించినట్లేనని విమర్శించారు.

### నిరుద్యోగుల అసెంబ్లీ ముట్టడి

మరోవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు, కొత్త జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు అసెంబ్లీని ముట్టడించారు. ప్రధాన గేటు వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గేటు లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. పోలీసు శాఖలో ఖాళీల దృష్ట్యా ప్రతిపాదిత పోస్టులను 20 వేల వరకు పెంచాలని ఉద్యోగార్థులు కోరుతున్నారు.

### జిల్లాల్లోనూ నిరసనల సెగ

అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు జిల్లాల్లో ఆందోళనలకు దిగాయి. ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టగా పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలోనూ బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

### ఒకే రోజు.. మూడు వైపులా పోరు

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నిరసన, పోలీసులతో వాగ్వాదం.. సభలో స్పీకర్ వ్యాఖ్యలపై అధికార, ప్రతిపక్షాల మధ్య దుమారం.. బయట ఉద్యోగాల కోసం నిరుద్యోగుల ఆందోళన.. జిల్లాల్లో బీఆర్ఎస్ నిరసనలు.. ఇలా తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రజాప్రతినిధులపై పోలీసుల వ్యవహారశైలి, స్పీకర్‌పై వ్యాఖ్యల వివాదం, నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

# కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు. తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం



అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.
కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలవ్వకముందు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడిందని అన్నారు. కోటి ఓట్లు తొలగించిన తర్వాత ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా వారు ఒక్కమాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఆ అంశాన్ని లేవనెత్తడం లేదన్నారు. 2029లో జరగబోయే ఎన్నికల్లో నరేంద్రమోదీ ఓటమికి ఈ ఓట్లతోనే పునాది పడుతుందని చెప్పారు. ఈ ఓట్లు తొలగిస్తే మోదీకి వెయ్యి ఏనుగుల బలం చేకూరుతుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో ఉన్నాయి, అప్పుడు చూద్దామనుకోవద్దని సూచించారు. గెలుపోటములను నిర్ణయించేది ఎస్ఐఆర్ అని అన్నారు.
వ్యవసాయం గురించి సాధికారంగా మాట్లాడగలిగిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూమిలోని సారం నుంచి మొదలుపెట్టి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర.. అన్ని అంశాలను కూలంకషంగా చెప్పేవారని గుర్తుచేశారు. వ్యవసాయం గురించి అవగాహన కోసం సారంపల్లి మల్లారెడ్డి రాసిన పుస్తకాలు చదివానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డిని తక్కువసార్లే కలిసినప్పటికీ, ఆయన అంటే అపారమైన గౌరవం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
కమ్యూనిస్టుల పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడ్డాయని చెప్పారు. దున్నేవాడిదే భూమి అంటూ ఎన్నో రైతు సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కమ్యూనిస్టులు అంటే తనకు పరోక్షంగా చాలా అభిమానమని వివరించారు. అసైన్డ్, పోడు పట్టాలు దక్కాయంటే పోరాటం కమ్యూనిస్టులది, పరిష్కారం కాంగ్రెస్‌దని వివరించారు. వారి ఉద్యమాల ఫలితంగానే కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు.

# 22ఏ పేరుతో సాగుతున్న భూదందా

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం, బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు.
ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి.. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.
22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి



రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు.
22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు.
రాబోయే శాసనసభ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు, పోలీస్ నోటిఫికేషన్లు, ధరణి, భూభారతి అక్రమాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

# దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళలే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది" అని కొనియాడారు.
దేశ సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు" అని ఆయన నొక్కిచెప్పారు.
ఈ సందర్భంగా మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# బిజెపి గోపాల్పూర్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ గా కోటగిరి నరేందర్ నియామకం.





హనుమకొండ జిల్లా నేటిధాత్రి:
భారతీయ జనతా పార్టీ గోపాల్పూర్ జోనల్ ప్రెసిడెంట్ బండి హరీష్ ముదిరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి పప్పుల రమేష్ ఆధ్వర్యంలో గోపాల్పూర్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ గా కోటగిరి నరేందర్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వు లను వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ జారీ చేశారు . కార్యక్రమంలో కిసాన్ మోర్చాజిల్లా జనరల్ సెక్రెటరీ తక్కలపల్లి అమృత రావు, సీనియర్ నాయకులు అలుగునూరి కృష్ణంరాజు, ఎక్స్ డివిజన్ ప్రెసిడెంట్ నాతి రమేష్,జోనల్ ఉపాధ్యక్షుడు వల్లాల శ్రీధర్, చింత ప్రకాష్, ఆరే రోహిత్ రెడ్డి,బూర శ్రీనివాస్ పాల్గొన్నారు. కోటగిరి నరేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి గోపాలపురం మండల అధ్యక్షులు బండి హరీష్ కు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొడుకులు పట్టించుకోవడం లేదంటూ వృద్ధురాలి
# ప్రజావాణిలో ఫిర్యాదు



మెట్‌పల్లి, నేటిధాత్రి:
కొడుకులు తనను పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేటకు చెందిన చౌటుపల్లి సత్తమ్మ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సత్తమ్మ భర్త మూడేళ్ల క్రితం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారసత్వంగా వచ్చిన ఆరు ఎకరాల భూమిని కుమారులకు చెరో మూడు ఎకరాల చొప్పున ఇచ్చినట్లు తెలిపారు. తన పేరుపై ఉన్న మరో 2 ఎకరాల 15 కుంటల భూమిని కూడా కుమారులు తమ పేర్లపైకి మార్చుకున్నారని వాపోయారు. భూమి మార్పిడి సమయంలో తనకు చెరో రూ.లక్ష డిపాజిట్ చేస్తామని, నెలనెలా నిత్యావసర సరుకులు అందిస్తామని కుమారులు హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం ఒంటరిగా ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కుమారులను ప్రశ్నించగా తనపై దాడి చేసి కొట్టారని సత్తమ్మ ఆరోపించారు. దీంతో ప్రజావాణిలో అధికారులను కలిసి తన పరిస్థితిని వివరించారు. కుమారులు తన పోషణ బాధ్యత తీసుకునేలా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

# రేవంత్ రెడ్డి..నీ గద్దిదింపే రోజుల దగ్గర పడ్డాయ్..



- వెయ్యి రోజుల్లో దుర్మార్గపు కాంగ్రెస్ పాలన
- జనగామ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట పరిశీలకులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నర్సంపేట, నేటిధాత్రి:
తెలంగాణలో జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు,నాలుగు కోట్ల ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పట్ల గొంతు వినిపించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న నలుగురు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం దుర్మార్గమని జనగామ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ సమరభేరి నర్సంపేట నియోజకవర్గం పరిశీలకులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి... ఇదే నాలుకోట్ల ప్రజలు నీ గద్దెదింపే రోజులు దగ్గర పడ్డాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి చేసుకొని ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు 6 గ్యారెంటీ పథకాలు అమలు చేయకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్





ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమం సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నది. నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని నర్సంపేట,దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట నెక్కొండ మండలాల్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మెమోరండాలు అందజేశారు. నెక్కొండ చెన్నారావుపేట మండలాలలో నిర్వహించిన సమరభేరి కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల కోసం వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రభుత్వం అడ్డుకోవడం పట్ల ఆయా మండలాలలో బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన అసెంబ్లీలో గల మెత్తెందుకు వెళ్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను అరెస్టు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నాలుగు కోట్ల ప్రజలను అరెస్టు చేయలేవు.. ప్రజా గొంతుక నొక్కాలని చూస్తే రాబోయే రోజుల్లో బుద్ధిచెప్పక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పనులు చేస్తే.. వెంటనే స్పందించిన ప్రభుత్వం గ్రామపంచాయతీలో అరకొర పనులు మొదలు పెట్టారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం ఆపే ప్రసక్తేలేదని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న గౌడ్, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, నెక్కొండ మాజీ ఎంపీపీ గటికే అజయ్ కుమార్, కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**నర్సంపేట పట్టణంలో...**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆర్డీవోకు వినిత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయిడి రవీందర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి యువరాజు, మండల శ్రీనివాస్, దార్ల రమాదేవి,విజయ రాణి,పలువురు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# 5వ వార్డు పారిశుద్ధ్యంపై కౌన్సిలర్ ప్రత్యేక దృష్టి

నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో స్థానిక పొన్నాల మనీషా ప్రకాష్ పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డులోని ఖాళీ స్థలాలు, రహదారుల పక్కన, డ్రైనేజీల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కల నియంత్రణకు గడ్డి మందు పిచికారి చేశారు. వర్షాల నేపథ్యంలో పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు విపరీతంగా పెరిగే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తద్వారా పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా, దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ దగ్గరుండి పర్యవేక్షించారు. వార్డులో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు, మురుగు నీరు నిలిచే ప్రదేశాలు, పిచ్చి మొక్కలు పెరిగిన ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం కోసం పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్ తెలిపారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో 5వ వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు .ఈకార్యక్రమంలో వార్డు డివిజన్ అధ్యక్షులు ఒరంగంటి కుమార్, ఎస్.డి. జావేద్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి నాగరాజు, ఉపాధ్యక్షులు మాసు స్వామి, గౌరవ అధ్యక్షులు ఆకులపెల్లి రమేష్,



సహాయ కార్యదర్శి రాపోలు రామకృష్ణ, యూత్ ఉపాధ్యక్షులు లక్క రాము, చిలక జంపయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి జంగా సాయి మహేష్, ధర రవి, చిలుక రవి, సాయి కిరణ్, ఎర్రం మహేష్, జవాన్ కుమార్ తదితరులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజా పంపిణీ
# వ్యవస్థలో సరికొత్త విప్లవం

**నల్లబెల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**




నల్లబెల్లి, నేటిధాత్రి :
ప్రజా పంపిణీ వ్యవస్థలో సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ చేతుల మీదుగా కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కాగితపు రేషన్ కార్డుల స్థానంలో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు దోహదపడతాయని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రేషన్ కార్డు అందేలా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. నల్లబెల్లి గ్రామంలో మూడు రేషన్ దుకాణాలు ఉండటంతో కార్డుల పంపిణీకి మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులను మంజూరు చేయడం ద్వారా అర్హులైన అనేక కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.
కార్డుల పంపిణీ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ పంచాయతీ అధికారి యాకయ్య, ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు బిర్రు సబితా చంద్రయ్య, మహమ్మద్ జమీలాబీ, అబూబకర్, ప్రశాంత్, గ్రామ అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితిములుగు జిల్లా
# కో-కన్వీనర్‌గా బండారి మధుకర్ నియామకం

ములుగు జిల్లా, నేటిధాత్రి:
జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ములుగు జిల్లా కో-కన్వీనర్‌గా ప్రముఖ జర్నలిస్ట్ బండారి మధుకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి మధు ఆయన నియామక ఉత్తర్వులను జారీ చేశారు.
ఈ సందర్భంగా బండారి మధుకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ములుగు జిల్లా కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన ఉమ్మడి వరంగల్ జిల్లా



కో-కన్వీనర్ గాడిపెల్లి మధుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, అవినీతి నిర్మూలనకు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలను చిత్తశుద్ధితో, నిబద్ధతతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. ములుగు జిల్లా కో-కన్వీనర్‌గా బండారి మధుకర్ ఎంపిక కావడంపై పలువురు జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని అణచలేరు



పరకాల,నేటిధాత్రి
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న పరకాల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్,జిల్లా కార్యదర్శి ఆర్.పి. జయంతీలాల్,మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్,ఆకుల లావణ్య శ్రీధర్,నాయకులు సంగా పురుషోత్తం,మిడిదొడ్డి నరేష్,బాసాని సోమరాజు తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అరెస్టులు,నిర్బంధాలతో తమ పోరాటాన్ని ఆపలేరని,ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
“నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో “23 వసంతాల” అనుభవం
కలిగిన “నేటిధాత్రి” తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు “నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్‌ని
“పాఠక దేవుళ్ళ కోసం ” “ శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ ” ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

“నేటిధాత్రి” పత్రికను ఆదరించిన
విధంగానే “నేటిధాత్రి 9”
“ యూట్యూబ్ ఛానల్ ” కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..


Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్య ధాత్రి



## ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

### నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

## చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

- "ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
- ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

### కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..


బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెంది పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. శికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



## బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్
ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్
ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై
డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్
ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్
ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# బీజేపీ నాయకుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: ఏదు నూతుల నిషిధర్‌రెడ్డి**



భూపాలపల్లి, నేటిధాత్రి:
విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ తెలంగాణ శాఖ చేపట్టిన "ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఏదు నూతుల నిషిధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.
విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న క్రమంలో పోలీసులు పలువురు బీజేపీ నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా నిషిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు బకాయిలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సమస్యను ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. సమస్యపై ప్రశ్నిస్తున్న వారిని అణచివేయాలని చూడటం సరికాదని అన్నారు. నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన విద్యార్థుల సమస్యలపై తమ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని నిషిధర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### భూపాలపల్లి జిల్లా నాయకుల అరెస్టు

అరెస్టయిన వారిలో భూపాలపల్లి జిల్లా నుంచి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపన్న, నాలుగో వార్డు కౌన్సిలర్ కన్నం యుగంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సయ్యద్ గాలిఫ్, రేగొండ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షుడు విష్ణుయాదవ్, బీజేవైఎం జిల్లా నాయకుడు లాడే శివ, నారాయణపూర్ ఉపసర్పంచ్ మౌనిక రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి నెల్లి వేణు, మండల ఉపాధ్యక్షుడు ఎల్లవుల రాజు, నాయకులు శివరాజ్ తదితరులు ఉన్నారు.

# భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పణ




వరంగల్, నేటిధాత్రి:
వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి అమ్మవారికి మహబూబాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా చీరే సారే, పూలు, పండ్లు, వివిధ రకాల ప్రసాదాలను సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు.
పోచమ్మ మైదాన్‌లోని రత్న హోటల్ నుంచి భద్రకాళి అమ్మవారి ఆలయం వరకు మహిళలు కోలాటాలు, నృత్యాలు, భజనలు, భక్తిగీతాలతో ర్యాలీగా తరలివెళ్లారు. మహబూబాబాద్, ఖమ్మం, భూపాలపల్లి, మంచిర్యాల, వరంగల్ ప్రాంతాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.
ట్రస్ట్ చైర్మన్ గాంతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం శ్రీ లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. గత మూడేళ్లుగా శ్రావణమాసంలో భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



వైస్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ నాగజ్యోతి మాట్లాడుతూ శక్తిస్వరూపిణి భద్రకాళి అమ్మవారికి చీరే సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని, అమ్మవారి ఆశీస్సులతో అందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ట్రెజరర్ వసంత మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని కోరారు.
కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజనీర్‌రెడ్డి, కే. సమత, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం దుర్మార్గం

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్‌ఎస్ నాయకులు**



మంగపేట, నేటిధాత్రి:
బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా మంగపేట మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన కార్యక్ర మం నిర్వహించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గంపోనీగూడెం గ్రోమోర్ సమీపంలో ఆందోళన చేపట్టారు.
ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించే హక్కు ఉందన్నారు. ప్రజల తరఫున మాట్లాడాల్సిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు.
ప్రజల గొంతుకగా నిలిచే బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రతిపక్షాన్ని అణచివేసి ప్రశ్నించే గొంతులను మూయించాలని చూడటం ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షం బాధ్యత అని, ఆ బాధ్యతను అడ్డుకునే ఎలాంటి ప్రయత్నాలను బీఆర్‌ఎస్ సహించబోదని స్పష్టం చేశారు. ఎన్ని



అడ్డంకులు సృష్టించినా ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వెంటనే మార్చుకోవాలని, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో స్వేచ్ఛగా ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా నాయకులు తాటి కృష్ణ, పప్పు వెంకట్‌రెడ్డి, కర్రీ శ్యాంబాబు, కుర్బన్ ఆలీ, చిట్టీమల్ల సమ్మయ్య, కొమరం రాంమూర్తి, గాదె శ్రీనివాసచారి, పూజారి శ్రీను, జిల్లా యువజన మాజీ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, జిల్లా మహిళా నాయకురాళ్లు ధనలక్ష్మి, కాటూరి సుగుణ, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నూనె లింగయ్య, రావుల రమణ, తుక్కని శ్రీనివాస్, మునిగేలా సాంబులు,రూప భద్రయ్య, పుల్లారావు, అయూబ్, బుట్టో, చల్లగురుగుల తిరుపతి, అచ్చ సత్యనారాయణ, తోలెం నర్సింహారావు, కోరం నర్సింహులు, గుడిసేవ నాగేశ్వరరావు, చక్రధర్, పంజాల సత్యం, సామ మధుకర్‌రెడ్డి, దంతానపల్లి నరేందర్, రఘు, ఫోరోజ్, పోలేం తిరుపతి, వట్టం రాంబాబు, ఇట్టబోయిన సాంబయ్య, నర్సయ్య, యువజన నాయకులు రవి, రామస్వామి, సారయ్య, ఆది, సోషల్ మీడియా ఇన్‌చార్జులు బీసా సాంబయ్య,గుడివాడ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఫ్యాక్షన్ రాజకీయాలకు చెక్ పెట్టాలి

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన మోసం: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- హామీల అమలులో ప్రభుత్వం విఫలం: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. క్యాతనపల్లిలో బాల్క సుమన్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 45 వేల ఉద్యోగాలు, ఆడపిల్లలకు స్కూటీల హామీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హయాంలో చెన్నూరు నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. చెన్నూరులో పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారిన మంత్రి వివేక్‌కు కేసీఆర్, సుమన్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని అన్నారు. చెన్నూరులో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ ఫ్యాక్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని బాల్క సుమన్ ఆరోపిస్తూ, వ్యక్తిగత విమర్శలు, కక్షసాధింపు రాజకీయాలను విడనాడి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల గృహనిర్బంధం

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి: రచ్చ శ్రీనివాస్**



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆ పార్టీ నేతలను పోలీసులు గృహనిర్బంధం, అరెస్టులు చేయడాన్ని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.
రూ.12 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడంతో లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. పోలీసుల నిర్బంధాలతో దృమాన్ని ఆపలేరని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని రచ్చ శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఉత్తమభారత్ గురురత్న అవార్డు గ్రహీత ప్రవీణ




శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న బొలిశెట్టి ప్రవీణను ఉత్తమ భారత్ గురురత్న అవార్డుతో సత్క రించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్ర మంలో విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు ఉపాధ్యాయు లను గుర్తించి సన్మానించ డం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.ఎన్. శ్రీనివాస్ పాల్గొని



అవార్డు ప్రదానం చేశారు. పాఠశాల సిబ్బంది మరియు ఎంఈఓ అభినందనలు తెలిపారు.

# బిల్డింగ్ పెయింటర్స్ , వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం




రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి ఏరియాలో గల భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బిల్డింగ్ పెయింటర్స్ & వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని డీసీసీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి, యూనియన్ గౌరవాధ్యక్షులు గాండ్ల సమ్మయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక చట్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేలా మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సదానందం పట్టణ అధ్యక్షులు మీనయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,నాయకులు, కౌన్సిలర్లు భూమయ్య గౌడ్, స్వర్ణలత,కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# 1975 ఎమర్జెన్సీ ఎదుర్కొన్న చరిత్ర బిజెపిది



- కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి, అరెస్టులకు భయపడేదే లేదు
- కమలాపూర్ మేజర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్.

నేటిధాత్రి కమలాపూర్ (హనుమకొండ):
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడుతోందని, అక్రమ హౌస్ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు తలపెట్టిన "ఛలో హైదరాబాద్" కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి, కమలాపూర్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి, అహంకారానికి పరాకాష్ట అని కమలాపూర్ సర్పంచ్ సతీష్ అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 1975లో ఇందిరా గాంధీ విధించిన దేశవ్యాప్త ఎమర్జెన్సీ పైనే వీరోచితంగా పోరాడిన చరిత్ర భారతీయ జనతా పార్టీది అట్లాంటిది రేవంత్ రెడ్డి బెదిరింపులకు, అరెస్టులకు బీజేపీ భయపడే ప్రసక్తే లేదు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అణచివేతకు దిగితే, మా పోరాటం అంత తీవ్రమవుతుంది అని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ఎవరూ హరించలేరు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం నేరుగా ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి అని, పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలి అని అన్నారు.
తక్షణమే ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షనా బీజేపీ మరింత పోరాటాలతో కాంగ్రెస్ మెడలు వంచి ఇచ్చేదాకా ఉద్యమాలు ఆగవని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తుమ్మ శోభన్ బాబు గంధసిరి రవికుమార్ మౌటం సంపత్ రవి పిల్లి సతీష్ పచ్చిమట్ల కుమార్ బిజెపి నాయకులను అరెస్ట చేయడం జరిగింది

# కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ ధర్నా

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టును నిరసిస్తూ ఆందోళన**



చిట్యాల, నేటిధాత్రి:
అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిట్యాలలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా గొర్రె సాగర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడతామని అన్నారు.
మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని, అసెంబ్లీకి వెళ్తున్న మహిళా ప్రజాప్రతినిధులను అడ్డుకున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.
ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నిత్యం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆరోపణలు చేయడానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలన పేరుతో దగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గొర్రె సాగర్ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు చిలుముల రమణాచారి, మర్రి నరేష్, వేముల హరీష్, వేముల శ్రీను, ఏలగొండ తిరుపతి, అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్, పాసిగంటి రవీందర్, ఎలామాద్రి సుమన్, ఎలాగొండ కోటేశ్వరరావు, పర్లపెల్లి భద్రయ్య, బుట్టి ఉపేందర్, సాదా లక్ష్మణ్, కట్కూరి రాజేందర్, కానుగుల కొమురయ్య, అలీ పాషా, నల్ల అశోక్, పోషాల అరవింద్, మేదరి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న భీమ్‌రావు



పరకాల,నేటిధాత్రి:
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పరకాల జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. తాటిపర్తి భీమ్‌రావుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లకు చెందిన భీమ్‌రావు 2002లో ఎస్‌జీటీగా ప్రభుత్వ సేవలో చేరారు. గత 14 ఏళ్లుగా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా విద్యాబోధన,పరిశోధనలో సేవలందిస్తున్నారు. ఆయనకు నాలుగు పేటెంట్లు లభించగా,నాలుగు పాఠ్య పుస్తకాలు,తొమ్మిది పుస్తక అధ్యాయాలు రచించారు. 25కుపైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆరు సంవత్సరాలు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా,ఐదు సంవత్సరాలు అకడమిక్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. రెండు జాతీయ స్థాయి సెమినార్లను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. సంతోష్‌కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది భీమ్‌రావును శాలువా,పూలమొక్కతో సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999